# అధికారి

రచన:
"నయన్"

అయ్యా! రెండోపూట రాలేనుబాబు. పెళ్ళాం జ్వరంతో బాధపడ్తోంది. ఎక్కడికైనాపోయి మందు మాకు తెచ్చిపెట్టాలి. క్షమించండి.

"ఇంట్లో పనులెవరు చేస్తారు. నీబాబొచ్చి చేస్తాడా?"

"ఒక్కపూటకేనా బాబు."

"నోరుమూయ్యి. దొంగవెధవ. ఆఒక్కపూట పనే ఎవరుచేస్తారు."

ఎన్నివిధముల బ్రతిమాలినను ఆ అధికారి కఠినహృదయము కరగటంలేదు. ఇతరుల కొంపలు కూల్చి, బుర్రలుకొట్టి డబ్బంతా కూడబెట్టుకునే అధికారి, కుటుంబపోషణమునకై నానాకష్టాలుపడి పనిచేసే నౌకరి దీనావస్థనుచూసి నవ్వేవాడుకాని జాలినొందేవాడుకాడు.

కూలిపోయేకుటీరంలో జ్వరంచే బాధపడ్తున్న లక్ష్మి జీర్ణించే గోనెసంచిపై పండుకొంది. పాలులేని పసిబిడ్డడు పాలుకొరకై ఆక్రందనము చేయుచున్నాడు. తిండిలేని పిల్లలంతా తండ్రిరాకకై నిరీక్షించియున్నారు.

వెంకడు ఇంటికొచ్చేసరికి లక్ష్మి కన్నుమూసింది. ఈ పాడుప్రపంచాన్నివిడిచి పరలోకానికి పయనమయింది. ఈవిషాదదృశ్యాన్నిచూసి నిలువునా నీరయిపోయాడు. అతని కన్నీరు కాల్వలా ప్రవహించింది. అతని ఆశాసౌధం కూలిపోయింది. అతని జీవనౌక నడిసముద్రంలో ఆగిపోయింది.

నిర్మల నీలాకాశంలో చంద్రునివెలుగు చల్లారిపోయింది. కారుమబ్బులతో నిండి నిబిడీకృతమైంది. భయంకరాట్టహాసాలతో ఉరుములు పెళపెళార్భాటలుచేస్తున్నాయి. ప్రళయమారుతం రోడ్లప్రక్కనున్న వృక్షాలను పెకలిస్తోంది. మహాసౌధాలను కూలగొడ్తోంది.

వచ్చిపడ్డది విషమావస్థ వెంకడినెత్తిపై. మృత్యుమందిరంలాంటి ఆ కాళరాత్రిలో ఎవరు బయల్దేరుతారు శ్మసానానికి. కన్నీరుమున్నీరుగా యేడ్చే పిల్లల్ని ఆదరించేవారు అగుపడరు. మృత్యువునకు సమాధిచేయుటకై తోడ్పడేతగు స్నేహితులు కనబడడు.

తెల్లవారింది. కోడికూసింది. వీధిలోకిపోయి నలుగురు స్నేహితులను పిలుచుకొచ్చి శవాన్నికాల్చి సమాధిచేశారు.

ఇంట్లో అడుగుపెట్టేసరికి అంతా శూన్యం అగపడ్తోంది. అమృతపుఘటం విషమైపోయింది. ప్రణయరథం పగిలిపోయింది. దాంపత్యం దాటిపోయింది. కుటీరం కూలిపోయింది. ప్రతీరోజూ మానవునిజీవితం విషాదాంతమే, అయినా యాతనిది తీరని వేదన—

లక్ష్మి జ్ఞాపకానికొచ్చేటప్పుడల్లా గుండె బ్రద్దలయ్యేటంతటి దుఃఖంకలిగేది వెంకడికి. కాని పసిబిడ్డలనుచూచినంతనే పొంగి పొర్లివచ్చేదుఃఖాన్ని దిగమ్రింగుకొనేవాడు.

రెండురోజులు దాటాయి. నౌకరివిషయమే జ్ఞాపకంలేదు వెంకడికి. అధికారి భగ్గున మండిపోతున్నాడు.

చెట్టుక్రింద నివసించే వెంకటు పిల్లల్ని నిదుర లేచ్చి యజమానివద్దకు బయలుదేరాడు.

వెంకటు చేతులుజోడించి, గడగడా వణికిపోతూ "అయ్యా! క్షమించండి. నా పెళ్ళాంపోయిన కారణంచేత రెండురోజులైంది పనికిరాలేకపోయానుబాబూ" అనీ అనడంతోనే తోకత్రొక్కిన త్రాచుపాములా బుసకొడుతూ—

'నీ పెళ్ళాంపోతే నాముంజర యేడుస్తావేంటి మాటిగ కథవా' నీ పెళ్ళాంపోతే పనిమానేయడమేనా

అంటూ జిగ్గున వొలెంపకాయ విసిరాడు వెంకడిబుగ్గపై. వెంకడికళ్లుతిరిగాయి. నేల కూలబడ్డాడు. తిరిగిలేచి

ఇకముందునుండి సరిగా నేవస్తానుబాబు. చచ్చిన దాన్ని సమాధిచేయాలి. ఆకార్యాలన్నీ ముగించే వచ్చాను అని ఇంకేదో చెపుతూండగానే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రము ప్రయోగించినట్టు టేబిలుమీద నున్న గాజుగ్లాసును విసిరికొట్టాడు వెంకడి నెత్తి మీదికి.

గాజుగ్లాసువిరిగింది. వెంకడితల బ్రద్దలైంది. రక్తం నదిలాప్రవహించింది. యజమానిక్రోధం తగ్గింది. నౌఖరు జీవనాడి ఆగిపోయింది. పిల్లలగతి అధోగతియయింది.


కథాంజలి

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్ స్టాలుస
లోను దొరకును. వెల 0-4-0



నిరాశ చెందిన వారికి కూడ సంసారసుఖ మనుభవింప ఆశను కలిగించును.

# రతిరత్న మాత్రలు

ఎంత బలహీనుడైననూ ఒక మాత్ర సేవించి పాలుత్రాగిన గంటలో నరములకు శక్తి కలిగించి సంసారసుఖమిచ్చును. ఏకారణముచేతనైననూ ఎంతనీరైన వీర్యమునైననూ గట్టిపరచి, [illegible]వంటి శుక్లనష్టవ్యాధినైన రూపుమాపి, సదా కొరవడని వీర్యవృద్ధినిచ్చి, ముసలితనమును పోగొట్టి గంటలలో నవయౌవ్వనుల చేయును. నూతనజీవమూ, ముఖవర్చస్సు నొసగును. రూపవంతమైన, తేజోవంతమైన సంతానమును ప్రసాదించును.

10 రోజులకు రు. 2-8-0: 20 రోజులకు రు. 4-8-0 40 రోజులకు రు. 8-0-0.

(వి. పి. చార్జి ప్రత్యేకం)

# రతిరత్న తైలము

జననేంద్రియపటుత్వము పోగొట్టుకున్నవారును, బలహీనులును, వృద్ధులును, నపుంసకులును పైన పూతగావాడిన జననేంద్రియమునకు బలము, లేపనశక్తి, దృఢత్వమిచ్చును.

వెల సీసా తైలము రు. 2-0-0. పెద్దసీసా రు. 3-8-0.

మెడికల్ ప్రాడక్ట్సు 79, వరదా ముత్తియప్పన్ వీధి, జి. టి., మద్రాసు.